# తెలుగు పుస్తకముల సూచిక

**Yug Nirman Yojana Ek Parichay (Catalogue-2010)**

# 2010

*సంకలనం :*
**శ్రీమతి ప్రశాంతి శర్మ**
శాంతికుంజ్, హరిద్వార్

*తెలుగు అనువాదం :*
**శ్రీ డి.వి.ఎన్.బి. విశ్వనాథ్**
గుంటూరు

వెల : రూ. 10/-
ప్రతులు : 3,000

**Book Name :**
Yug Nirman Yojana Ek Parichay (Catalogue-2010)

**Language :** Telugu

**Book Code :** TL01

**Sankalanam :**
Ms. Prashanti Sharma, Shantikunj, Haridwar

**Translated by :**
Sri D.V.N.B. Viswanath, Guntur

**Edition :** First **Copies :** 3000

**Month & Year :** April, 2010

**Price :** Rs. 10-00
© Copyright reserved with the publishers

**Publishers :**
**Sri Vedamata Gayatri Trust**
Gayatri Chetna Kendra, Near Aswini House,
H.P. Road, Moosapet, Hyderabad - 500018 (A.P.)
E-mail : gckhyderabad@yahoo.com / gckhyderabad@gmail.com
Ph: 040-32986922, 23700722, 09392506888, Fax : 040-23703430

**Zonal Office :**
Gayatri Chetna Kendra,
Near Aswini House, Near Bharat Nagar Bus Stop, H.P. Road, Moosapet,
Hyderabad - 500018 (A.P.) E-mail : gckhyderabad@yahoo.com
Ph: 040-32986922, 23700722, 09392506888, Fax : 040-23703430

**Andra Pradesh Centres :**
Gayatri Shakti Peeth, Narakoduru - 0863-2534440, 9949111175
Yug Shakti Gayatri Kendra, Vijayawada - 0866-6616570, 9394863262
Yug Shakti Gayatri Kendra, Vizag - 9393105427, 9949173022
Gayatri Pragya Peeth, Goshamahal, Hyd. Ph: 040-24617643, 9393002165

**Head Office :**
Shantikunj, Haridwar, Uttarakhand - 249411
Ph: 01334-260602, 260403, Fax : 01334-260688
E-mail: south@awgp.org Website: www.awgp.org www.dsvv.org

# విషయసూచిక

క్ర.స. విషయం ............................................ పేజీ నెం.

1. వేదమూర్తి, తపోనిష్ట, పండిత శ్రీరామశర్మ ఆచార్య
పరమవందనీయ మాతా భగవతీదేవీశర్మ
గార్ల జీవనయాత్ర .............................................. 4
2. నిజమైన సమాజ సంస్కర్త-యుగ నిర్మాత .................... 8
3. పూజ్యగురుదేవుల ఐదు మహోత్వ పూర్ణమైన సంస్థాపనలు . 11
4. యుగతీర్థం-ఆవల్ ఖేడా .................................... 11
5. అఖండ జ్యోతి సంస్థాన్, మధుర ............................ 11
6. గాయత్రీ తపోభూమి, మధుర ............................... 12
7. శాంతికుంజ్-హరిద్వార్ ..................................... 13
8. బ్రహ్మవర్చశ్ శోధ్ సంస్థాన్, హరిద్వార్...................... 14
9. దేవ సంస్కృతి విశ్వవిద్యాలయం ........................... 15
10. తెలుగు పుస్తకముల వెలల పట్టిక ........................... 17
11. ఆంగ్ల పుస్తకముల వెలల పట్టిక ............................ 33
12. ఓషధుల (వనమూలికా) వెలల పట్టిక ...................... 36
13. ప్రేరణ కలిగించే సద్వాక్యాలు ............................... 37
14. ప్రచార సామాగ్రి ............................................ 37
15. తెలుగులో ఆడియో - వీడియో సీ.డీ.లు.................... 40

## వేదమూర్తి, తపోనిష్ఠ, పండిత శ్రీరామశర్మ ఆచార్య పరమవందనీయ మాతా భగవతీదేవీశర్మ గార్ల జీవనయాత్ర

◆ విక్రమ సంవత్సరం 1968వ సం॥ ఆశ్వయుజ కృష్ణ త్రయోదశి (1911 సెప్టెంబర్ 20) గ్రామం: ఆవల్ ఖేడా, ఆగ్రా జిల్లా ఉత్తరప్రదేశ్‌లో ఒక జమిందారీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. పండిత శ్రీరామశర్మ ఆచార్యకి చిన్నతనంనుంచే ఆధ్యాత్మ సాధనలలో మిక్కుటమైన అభిరుచి.

◆ పది సంవత్సరాల ప్రాయంలో వారాణాసిలో మహామన పండిత మదనమోహన మాలవీయగారి వద్ద గాయత్రీ మంత్ర దీక్షను పొంది, యజ్ఞోపవీత ధారణ చేశారు.

◆ పదిహేను సంవత్సరాల ప్రాయములో క్రీ.శ. 1926 వసంత పంచమి పర్వదినాన గురుదేవుల సాక్ష్కాత్కారాన్ని పొందారు. ఆయన నిర్దేశాన్ననుసరించి అఖండ జ్యోతిని ప్రజ్వలనం చేసి ఇరవై నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి 24 లక్షల చొప్పున ఇరవై నాలుగు మహాపురశ్చరణలను ప్రారంభించారు. సాధనాకాలంలో ఆవుకు (బార్లీ) యవలు తినిపించి పేడ ద్వారా విసర్జింపబడిన యవలను పిండి చేసి దానితో తయారు చేసిన రొట్టెలను తిని, ఆ ఆవు మజ్జిగ మాత్రమే త్రాగేవారు. దీనిని గోసంస్కారిత ఆహారమంటారు. ఈ మధ్యకాలంలో కుండలినీ, పంచాగ్ని విద్యలను సాధన చేసి సిద్ధిని పొందారు.

◆ 1926 సెప్టెంబరు 20వ తేదీ ఆశ్వయుజ కృష్ణ చతుర్థినాడు పరమవందనీయ మాతా భగవతీదేవి జన్మించారు.

◆ బాల్యంలోనే స్వాతంత్ర్య సంగ్రామ సేనాని రూపంలో చురుకుగా పాల్గొని మూడుసార్లు జైలుశిక్షననుభవించారు. మాలవీయజీ, రఫీ అహమ్మద్ కిద్వాయి, శ్రీమతి స్వరూపరాణి నెహ్రు (జవహర్‌లాల్ నెహ్రుగారి తల్లి), దేవదాస్, గాంధీగార్లతో పాటు అసన్‌సోల్ జైలులో, ఉన్నారు. శాసన ధిక్కార ఉద్యమంలో సర్కారు సతాయింపులతో ఇంటివేలం వేయబడటం వల్లనూ గూడా కృంగిపోకుండా స్వాతంత్ర్యపోరాటంలో ముందడుగువేశారు. రాజకీయ గురువైన మహాత్మగాంధీగారి మార్గదర్శనంకోసం సబర్మతీ ఆశ్రమానికి చాలాసార్లు యాత్ర చేశారు. రవీంద్రనాథ ఠాగూర్, ఆచార్య వినోబాభావే, అరవింద మహర్షి, శ్రీ బాలకృష్ణ శర్మ (నవీన్),బాబూ



గులాబ్‌రాయ్.ఎం.ఎ, శ్రీ బి.వి కేస్కర్, శ్రీకృష్ణదత్త పాల్కీవాల్ మొదలైన మహనీయుల సాన్నిధ్యంలో ఉన్నారు.

◆ 1937నుండి అఖండ జ్యోతి మాసపత్రికను మొదట ఆగ్రాలోని ఫ్రీగంజ్ నుండి, తరువాత మధురలోని అఖండజ్యోతి సంస్థాన్ నుండి ప్రచురణ చేస్తూనే ఉన్నారు. ఆధ్యాత్మ తత్వదర్శనం యొక్క శాస్త్రోక్త, విజ్ఞాన సమ్మత ప్రతిపాదనను అఖండ జ్యోతి పత్రికలో వెలువరిస్తూ ఏడు దశాబ్దాలు గడిచాయి.

◆ 1943లో పరమవందనీయ మాతాభగవతీదేవి గురుదేవుల జీవితంలో ధర్మపత్నిగా ప్రవేశించారు. పతిదేవుల ఉగ్రమైన తపశ్చర్యలో ఆమె సంపూర్ణంగా సహకరించారు. వందనీయ మాతాజీ ద్వారా నారీ జాగరణ కార్యక్రమ సఫల నిర్వహణ.

◆ తమ గురుదేవులు సర్వేశ్వరానందులవారి ఆదేశాలను తలదాల్చి నాలుగుసార్లు హిమాలయ యాత్ర చేసిన పూజ్యవరులు 6 నుండి 12 నెలల అజ్ఞాత వాసాలతో కఠోర తపోసాధన చేశారు.

◆ 24 మహా పురశ్చరణలు సమాప్తమైన తరువాత, 1953లో దూర్వస మహర్షి తపస్సు చేసిన ప్రదేశంలో, మధురా-బృందావన మార్గంలో, గాయత్రీ తపోభూమి స్థాపన, అఖండాగ్ని ప్రజ్వలనం, యుగశక్తి అయిన గాయత్రీమాత ప్రాణ ప్రతిష్ఠ, 2400 తీర్థాల జల, రజం (నీరు, ఇసుక) 2400 కోట్ల చేతితో వ్రాసిన గాయత్రీ మంత్ర పుస్తకాల స్థాపన గావించిరి.

◆ 1956 లో నరమేధ యజ్ఞం. ఇందులో పరమ పూజ్య గురుదేవులు మాతాజీ, గాయత్రీ పరివార్‌కు విత్తునాటారు.

◆ 1958 లో మధురలో విస్తృతమైన సహస్ర కుండీయ గాయత్రీ యజ్ఞం జరిగింది. 20 లక్షల సాధకులు పాల్గొన్నారు.

◆ 1959 నుండి 1961 వరకు పత్రికా సంపాదకత్వాన్ని వందనీయ మాతాజీ నిర్వహించారు. విశాలనిఘంటువు స్థాయిలో మూడు ఖండాలుగా గాయత్రీ మహావిజ్ఞాన్ ప్రచురణ చేశారు.

◆ తమ మూడవ అజ్ఞాత వాసం నుండి తిరిగి వచ్చిన తదుపరి 1960 సం॥లో

నాలుగు వేదములు సరళముగా అర్థమయ్యేరీతిలో భాష్యం, 108 ఉపనిషత్తుల భాష్యటీక, 20 స్మృతుల హిందీ అనువాదం, 18 పురాణాల పునరుద్ధరణ చేయబడిన సంస్కరణ, షద్దర్మనాల భాష్యం ప్రచురణ జరిగింది.

- ధర్మము-ఆధ్యాత్మ గాయత్రీ మహావిద్య, జీవితాన్ని గడిపేకళ, సమగ్రమైన ఆరోగ్యం, వ్యక్తి, కుటుంబ సమాజ నిర్మాణం, వైజ్ఞానిక అధ్యాత్మవాదం మొదలైన వాటిమీద 3200 గ్రంథాల రచన, ప్రచురణ చేపట్టారు.

- యుగ నిర్మాణ యోజన, యుగశక్తి గాయత్రి (పది భాషలలో) నిరంతర ప్రచురణ ప్రారంభం.

- జీవిత ఉత్తరార్థంలో క్రాంతి ధర్మసాహిత్య రచన, 21వ శతాబ్ది ఉజ్వల భవిష్యత్తు ప్రకటన. భవిష్యత్తును గురించి చెప్పినవన్నీ నిజమైనాయి. 1990 నుండి 2000 సమయంలో పరిజనులకు మార్గదర్శనం చేయటం కోసం అఖండ జ్యోతి పత్రిక విషయ సామాగ్రిని సిద్ధము చేసి వెళ్ళారు.

- యుగ నిర్మాణ యోజన ప్రకటన, 1963 లో శత సూత్రయోజన ప్రకటన, దేశవ్యాప్తంగా సమాజ నిర్మాణకార్యం విజయవంతంగా క్రియన్వయం, గాయత్రీ యజ్ఞ శృంఖల సంచాలనం, దేశ వ్యాప్తంగా మంత్రలేఖన సాధనా ప్రచారం, 2400 కోట్ల హస్తలిఖిత మంత్ర సంగ్రామం చేపట్టిరి.

- 60 సంవత్సరాల వయస్సులో 1971జూన్ 20వ తేదీన మధురను వదలి ఒక సంవత్సరం పాటు హిమాలయాలలో ఉగ్రతపశ్చర్య కొరకు ప్రస్థానం. వందనీయ మాతాజీ ద్వారా శాంతికుంజ్, హరిద్వార్‌లో నూతన శక్తి కేంద్ర సంచాలనం.

- 1972 గాయత్రీ జయంతి తరువాత శాంతికుంజ్, హరిద్వార్‌లో దుర్గమ హిమాలయాలలో పనిచేస్తున్న ఋషుల పరంపరకు బీజారోహణ చేసి, దానిని ఒక సిద్ధపీఠం రూపంలో వికసింపజేసిరి.

- జాగృతాత్మల కొరకు ప్రాణ ప్రత్యవర్తన, చాంద్రాయణ, కల్ప, సంజీవనీ సాధనా, జీవన సాధనా శిబిరాల నిర్వహణ. వారి ఆహ్వానం మీద విశాల శాంతికుంజ్ పరివారములో వేలాదిగా సంపూర్ణ సమయదానం ఇచ్చే కార్యకర్తలు వచ్చి చేరడం, వారి పదచిహ్నాలలో నడవడానికి సంకల్పం చేయడం.



- వేలాది శక్తిపీఠాల, ప్రజ్ఞ పీఠాల స్థాపన, శిలాన్యాసాలు, ప్రాణ ప్రతిష్టల కొరకు స్వయంగా భారతదేశమంతటా పర్యటన. శక్తిపీఠాలన్నీ జాగృతమైన, సజీవ తీర్థాల రూపంలో క్రియాన్వితం కావటం జరిగినది.

- విజ్ఞాన-ఆధ్యాత్మికతల సమన్వయం. గాయత్రీ మహాశక్తి, యజ్ఞవిద్యల మీద అనుసంధానం నిమిత్తం నేర్పరులైన వైద్యులకు, వైజ్ఞానికులకు స్వయంగా మార్గదర్శనంచేసి బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్ (ప్రయోగశాల) స్థాపన. ఒక పరిపూర్ణమైన, సుసజ్జితమైన (సమలంకృతమైన) ఆధునికమైన ప్రయోగశాల 1979లో స్థాపనగావించిరి.

- 1964 లో సూక్ష్మీకరణ పంచకోశ సాధనలో ప్రవేశించారు. వజ్రోత్సవాల సందర్భంగా భారతదేశమంతటా 108 కుండాల గాయత్రీ మహాయజ్ఞాలు, జాతీయ సమైక్యతా సమ్మేళనాలశృంఖల. విప్లవాత్మకమైన దీపయజ్ఞాల సంరచన. విశ్వవ్యాప్తంగా దీపయజ్ఞ శృంఖల ప్రారంభం జరిగినది.

- 1984 నుండి ఇప్పటి వరకు 50కిపైగా పూజ్య గురుదేవుల వ్యక్తిత్వ, కర్తృత్వాల మీద వివిధ విశ్వవిద్యాలయాల్లో రీసెర్చి పరిశోధనకు ఏర్పాట్లు ప్రారంభించుట జరిగినది.

- 1988 నుండి యజ్ఞవిద్యను విస్తృతంగా ప్రచారం చేయడానికి దీపయజ్ఞాలు వరుసగా నిర్వహింపబడ్డాయి. కొద్ది సాధనాలతో, కొద్ది సమయంలో నిర్వహింపబడే యజ్ఞ విద్యసులభంగా విశ్వవ్యాప్తమవుతూ వచ్చింది.

- 1990 వసంత పంచమి పర్వదినం సందర్భంగా మహాకాలుని సందేశం రూపంలో భవిష్యత్తు యొక్క విధి-విధానాల గురించి మహాప్రయాణం గురించి ప్రకటన. 1990 జూన్ 2వ తేదీ గాయత్రీ జయంతి నాడు గాయత్రీ మంత్రాన్ని ఉచ్ఛరిస్తూ మహాప్రయాణం.

- 1991 జూన్ 27వ తేదీన గురుదేవుల చిత్రంతో భారత ప్రభుత్వం ఒక రూపాయి రంగుల పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. అప్పటి రాష్ట్రపతి మహామహిమ డా॥ శంకరదయాల్‌శర్మగారు దానిని స్వయంగా ఆవిష్కరించారు.

- 1992 మే 6 నుండి జూన్ 8 వరకు హరిద్వార్, శాంతికుంజ్‌లో విరాట్

(బ్రహ్మాండమైన) శపథ సమరోహాన్ని (ఉత్సవం) ఏర్పాటు చేసి దేవ సంస్కృతిని వ్యాపింపజేయటానికి లక్షలాది మందిచేత వందనీయ మాతాజీ శపథం చేయించారు.

◆ పూజ్య గురుదేవుల మహాప్రయాణం అనంతరం వందనీయ మాతాజీ మిషన్‌ను ఎన్నోరెట్లు వృద్ధి చేశారు. 1992 లోనే మాతాజీ 27 అశ్వమేధ యజ్ఞాల శృంఖలను ప్రకటించారు.

◆ పూజ్యవరులు ఏ సమాజ-యజ్ఞంలో సమిధవలె జ్వలించారో అందులోనే తన అంతిమ హవిష్యాహుతిని సమర్పిస్తూ పరమవందనీయ మాతాజీ భాద్రపద పూర్ణిమ 1994 సెప్టెంబరు 19నాడు మహాలయ పక్ష శుభా మహాప్రయాణం చేసి ఆ బ్రహ్మాండ (విరాట్) జ్యోతిలో కలిసిపోయారు.

## నిజమైన సమాజ సంస్కర్త-యుగ నిర్మాత

సమాజంలో వ్యాపించి ఉన్న దుష్ప్రవృత్తులు, దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడటానికి గురుదేవులు సంకల్పించారు. దీనితో కోట్లాది మంది ప్రజల జీవన దిశ మారిపోయింది. వర్తమాన సమాజానికి 21వ శతాబ్దిని, నారీశతాబ్దంగా ప్రకటించారు. జీవితమంతా సమాజంలో వ్యాపించివున్న దుష్ప్రవృత్తులు, దురాచారాలను నిర్మూలించటం కోసం ఉద్యమాన్ని నడిపారు. అన్ని విషయాల మీద విపులమైన సాహిత్యాన్ని రచించారు. సమాజంలో సత్ప్రవృత్తుల పుణ్య ప్రసారం కోసం జీవితాన్నే హోమం చేశారు.

**జరిగిన కార్యక్రమాల్లో ముఖ్యమయినవి :**

- ❖ అదృష్టం మీద, ముహూర్తాల మీద ఆధారపడకుండా కర్మ వాదాన్ని ప్రేరేపిస్తూ **"మనుష్యుడు తన భాగ్యానికి తానే నిర్మాత"** అని ప్రకటించారు.
- ❖ సామాజిక దురాచారాలను వదిలి పెట్టటం.
- ❖ జంతుబలికి వ్యతిరేకంగా పోరాటం.
- ❖ బాల్యవివాహాలు, ముసుగులు ధరించటం, కట్నం, శ్రాద్ధభోజనాల చలామణీని అరికట్టడం.
- ❖ మగపిల్లవాడు, ఆడపిల్లల మధ్య భేధభావాన్ని పోగొట్టడం.



- ❖ భిక్షాటనను నిషేధించటం.
- ❖ మత, సంప్రదాయ, జాతి, వర్గ, వర్ణ, లింగాల ఆధారంగా ఉచ్చ-నీచాల (ఎక్కువ, తక్కువల) భేదభావం వదలిపెట్టటం.
- ❖ జూదం, స్పెక్యులేషన్, నమ్మకద్రోహ పరిత్యాగం.
- ❖ గ్రుడ్డి నమ్మకాలను, గారడీ-మంత్ర తంత్రాలను వదిలిపెట్టటం
- ❖ హద్దుమీరిన సంతానోత్పత్తిని నిరోధించటం.
- ❖ వాతావరణ కాలుష్య నివారణ, వాతావరణ సంరక్షణ.
- ❖ సోమరితనాన్ని వదిలిపెట్టటం.
- ❖ పతివ్రతాధర్మాన్ని, పత్నీవ్రత ధర్మాన్ని అవలంబించటం.
- ❖ పొగాకు, త్రాగుడు మొదలైన మత్తు మందులను వదిలివేయడం
- ❖ నిరక్ష్యరాస్యతను పోగొట్టడం, వయోజన విద్యను, స్త్రీవిద్యను, రాత్రి పాఠశాలలను ప్రోత్సహించి నిర్వహించటం అశ్లీలతను నిరోధించడం.
- ❖ చెట్లు నాటటం, తులసి చెట్లు నాటటం, జల సంరక్షణ.
- ❖ ఆదర్శ వివాహాలను ప్రోత్సహించి నిర్వహించడం.
- ❖ వృద్ధులను గౌరవించడం, వారిని సమాజసేవలో నియోగించడం.
- ❖ వ్యక్తి నిర్మాణం, కుటుంబ నిర్మాణం, సమాజ నిర్మాణం.
- ❖ ఆస్తికతా సంవర్ధనం.
- ❖ పరిశుభ్రత, నిరాడంబరత, పెద్దమనిషితనం, నిజంచెప్పడం (సత్యవ్రత పాలన), స్వార్థంకాక పరమార్థ భావనా ప్రచారం, సంయమం, సేవావంటి సత్ప్రవృత్తుల ప్రచారం.
- ❖ స్త్రీ పురుషులు సమానమేనన్న భావనను సమాజంలో పెంపొందించడం.
- ❖ సదాలోచన, సత్ప్రవృత్తుల సంవర్ధనలకై జ్ఞానయజ్ఞ ఉద్యమం.
- ❖ వ్యక్తివాదానికి బదులు, సమూహవాద, సంఘటిత శక్తి (ధారణను) అనే భావన పునర్జాగరణ చేయటం.

- ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్యరక్ష, ఆసనాలు, ప్రాణాయామాలు, ఆయుర్వేదం, వనమూలికా చికిత్స, ఏకౌషధీ చికిత్సల పునరుద్ధానం
- గోసంరక్షణతో సమాజాన్ని, దేశాన్ని ఉన్నతికి తేవడం.
- మహిళాజాగరణ, మహిళా శ్రేష్టత కొరకు ప్రబల ప్రయత్నం.
- గాయత్రీ - యజ్ఞాల మాధ్యమంగా సత్ప్రవృత్తి సంవర్ధన, దేవదక్షిణ మాధ్యమంగా దోషపరిత్యాగం సత్ప్రవృత్తులను అవలంబింప చేయటం, దేవాలయాలను జనజాగరణ కేంద్రాలుగా మలచటం.
- భాగవతం, గీత, రామాయణం ఉపయోగించి లోక శిక్షణ, ఆధ్యాత్మికతను విజ్ఞాన సమ్మత స్వరూపంలో ప్రతిపాదించటం.
- కళలు ప్రజారంజనం కోసంకాదు, విశ్వకళ్యాణం కోసం అనే భావాన్ని ప్రజలలో పెంపొందించటం.
- గ్రంథాలయాలు, ప్రవచనమందిరాలను ఏర్పాటు చేయటం.
- దయ, కరుణ, అహింస వంటి సత్ప్రవృత్తులను ప్రచారం చేయటం.
- సంస్కారాలను నిర్వహించి సమాజంలో సత్ప్రవృత్తి సంవర్ధనం. ప్రజల మనస్సులను సంస్కరించటం.
- కుటీర పరిశ్రమలను, స్వావలంబనను ప్రోత్సహించి, శిక్షణనిచ్చి దేశాన్ని స్వావలంబినిగా చేయడానికి కృషిచేయుట.
- ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన మనస్సు, సభ్యతగల సమాజముల తత్వ దర్శనాన్ని సమాజంలో ప్రారంభించటం.
- సత్ప్రవృత్తులద్వారా మనుష్యునిలో దైవత్వ ఉదయం, ధరిత్రిపై స్వర్గావతరణ అనే స్వప్నాన్ని (పరికల్పనను) సాకారం చేయడానికి కృషిచేయడం.
- నిరాశ చెందిన సమాజంలో 21వ శతాబ్ది-ఉజ్వల భవిష్యత్తు ప్రకటనతో నవచేతనత్వాన్ని సంచరింపచేయటం. మానవుని మహామానవునిగా తీర్చిదిద్దటానికి "యుగనిర్మాణ సత్సంకల్పాలను" ప్రకటించటం.

పరమపూజ్య గురుదేవులు వ్యక్తి నిర్మాణం, కుటుంబ నిర్మాణం



సమాజనిర్మాణాల ఉద్యమం నడిపి దాని గురించి గొప్ప సాహిత్యాన్ని రచించారు. వాటిని ముందు ముందు చూడవచ్చు.

## పూజ్యగురుదేవుల ఆరు మహోత్వ పూర్ణమైన సంస్థాపనలు

### యుగతీర్ధం-ఆవల్ ఖేడా:

పూజ్యవర్యుల జన్మస్థానం ఇప్పుడు యుగతీర్థమైంది అక్కడ ఆయన త్రవ్వించిన బావి, నాటిన వేపచెట్టు ఈనాడు కూడా ఆయన స్మృతులను (గుర్తుచేస్తున్నాయి) వెలికితెస్తున్నాయి.

ఆయన తమ తల్లిగారి స్మృత్యర్థం మాతాదానకువరీ ఇంటర్ కాలేజిని స్థాపించారు. 1963 నుండి నడుస్తున్న ఈ ఇంటర్ కాలేజి నుండి ఎందరో మేధా సంపన్నులు వెలువడి ఆత్మ నిర్భరులైనారు. చాలామంది ఉన్నత పదవులనదిష్టించారు. 1979-80 లో గాయత్రీ శక్తిపీఠం, ప్రభుత్వ కన్యా ఇంటర్ కాలేజీలు శుభారంభం చేయబడినాయి. అదే ఈనాడు మహిళా డిగ్రీ కాలేజిగా మారింది. 1995లో ప్రథమ పూర్ణాహుతి సమారోహం కూడా ఇక్కడే జరిగింది. అందులో సుమారు యాభై లక్షలమంది పాల్గొన్నారు. మాతా భగవతీదేవీ శర్మ ప్రజా వైద్యశాలస్థాపన కూడా జరిగింది. ఆ సందర్భంగా అప్పటి భారత ప్రధాన మంత్రి శ్రీ పి.వి.నరసింహరావు ఒక కీర్తిస్తంభాన్ని దేశానికి సమర్పించారు. ఆవల్‌ఖేడా ఒక ఆదర్శ గ్రామంగా ప్రకటింపబడింది.

ఆవల్‌ఖేడా గ్రామం ఆగ్రా నుండి సుమారు 27 కిలోమీటర్ల దూరంలో జలేసర్ రోడ్డుమీద ఉన్నది. పాత పవర్‌హౌస్ నుండి బస్సులు లభిస్తాయి.

### అఖండ జ్యోతి సంస్థాన్, మధుర:

పరమపూజ్య గురుదేవులు పరిమిత సాధనలలో తమ అఖండ దీపంతో పాటు ఇక్కడ నివశించారు. ఇక్కడి నుంచి క్రమంగా ఆత్మీయత విస్తరణ, తమ విప్లవాత్మక చింతన విస్తరణ ప్రక్రియ అఖండ జ్యోతి పత్రిక మాధ్యమంగా నెరవేరసాగింది. వ్యక్తిగత లేఖల ద్వారా ప్రజల అంతరంగాలను స్పృశించి ఒక మహా స్థాపనకు బీజారోపణ చేశారు. ఇక్కడకు లెక్కించలేనంతమంది దుఃఖితులు, ఆందోళనతో బాధపడుతున్నవారు వచ్చి ఆయన స్పర్శతో నూతన ప్రాణాన్ని

పొందారు, వారు పరమవందనీయ మాతాజీ చేతులతో పెట్టిన ప్రసాదాన్ని స్వీకరించి ఆత్మీయులై నిష్క్రమించేవారు. చేతితో చేయబడిన కాగితం మీద చిన్న ట్రెడిల్ మిషనుతో ఇక్కడ అఖండ జ్యోతి పత్రిక ముద్రించబడేది. ప్రక్కనే ఒక చిన్న గదిలో అఖండదీపం వెలుగుతున్న చోట ఇప్పుడు పూజగది నిర్మించబడింది. మొత్తం భవనాన్ని కొని, గట్టి పునాదులతో ఒక వినూత్న రూపం ఇచ్చినప్పటికి ఈ గదిలోపల మాత్రం 1942-43లో పూజ్యగురుదేవులున్నప్పటి వలెనే అట్టిపెట్టడం జరిగింది. అప్పటినుండి 30 సంవత్సరాల సాధనాకాలం, లేఖనాకాలం, ఇక్కడే ఈచిన్న రెండుగదులలోనే జరిగింది. తీవ్రమైన తపస్సు గూడా ఇక్కడే చేశారు. 24లక్షల 24 మహాపురశ్చరణలు గూడా ఇక్కడే జరిగాయి. ఇక్కడ నుండియే గురుదేవులు 'అఖండజ్యోతి', 'యుగ నిర్మాణ యోజన' పత్రికల సంపాదకత్వం నెరపారు. ఈ పత్రికల చందాదారులు చదువరులు వ్రాసే ఉత్తరాలను స్వయంగా మాతాజీ చదివి వినిపించేవారు, పూజ్యగురుదేవులు జవాబులు వ్రాసేవారు. ఈ విధంగా మెల్ల మెల్లగా సాధకుల ఒక పరివారం ఏర్పాటవుతూ వచ్చింది. పూజ్యవర్యులు మదిలో గాయత్రీ పరివారం సంఘటితపరిచే ఆలోచన ఇక్కడే మెదిలింది. ప్రచారం-ప్రసార గతివిధులు బాగా ఊపందుకున్నాయి. సాధనా ఫల స్వరూపంగా సంపూర్ణ ఆర్ష సాహిత్య వేదాలు, ఉపనిషత్తులు, దర్శనాలు, గాయత్రీ సాహిత్యం సృజనం ఇక్కడే జరిగింది. యుగ నిర్మాణ యోజనా మిషన్ సూత్రపాతాన్ని ఆచార్యశ్రీ ఇక్కడ నుండే చేశారు. ఈ సంస్థానం ప్రతి కణంలోనూ పరమపూజ్యగురుదేవుల చైతన్యాన్ని విపులంగా అనుభూతి చెందవచ్చు.

## గాయత్రీ తపోభూమి, మధుర:

ఇది పరమపూజ్య గురుదేవుల చతుర్వింశతి (24) మహాపురశ్చరణల పూర్ణాహుతి సమయంనందు చేయబడిన స్థాపనగా మన్నింపబడుతున్నది. దీని నిర్మాణం గాయత్రీ పరివార అనే సంస్థ విస్తరణ కోసం చేయబడింది. దీని స్థాపనకై ఇరవై నాలుగు వందల తీర్థముల జల, రజములను సంగ్రహించి ఇక్కడ పూజించిరి. ఒక చిన్న, భవ్యమైన యజ్ఞశాలలో అఖండాగ్ని స్థాపింపబడింది. గాయత్రీ మహాశక్తి మందిరం నిర్మింపబడింది. రెండువేల నాలుగు వందలకోట్ల గాయత్రీ మంత్రలేఖనం శ్రద్ధాపూర్వకంగా నైష్ఠికులైన సాధకుల చేత వ్రాయబడి ఇక్కడ భద్రం చేయబడింది.



పూజ్య గురుదేవులు ప్రజలను కలవటం సాధనల ద్వారా మార్గ దర్శనం చేయటం జరిగిన కర్మభూమి, ఈ గాయత్రీ తపోభూమి. ఇక్కడనే 1953లో 108 కుండాల గాయత్రీ మహాయజ్ఞం సందర్భంగా, మొట్టమొదట పూజ్యవరులు సాధకులకు మంత్రదీక్షనిచ్చారు.

హిమాలయాల ప్రవాసం నుండి తిరిగివచ్చి పూజ్య ఆచార్యశ్రీ, యుగనిర్మాణ యోజన శతసూత్ర కార్యక్రమం, సంకల్పాలు, యుగనిర్మాణం విద్యాలయం, ఒక స్వావలంబన ప్రధానమైన శిక్షణనిచ్చే వ్యవస్థను ప్రారంభించడం గురించి ప్రకటన ఇక్కడే చేశారు. పరమ పూజ్య గురుదేవుల 1971 వీడ్కోలు తరువాత ఇక్కడ భవ్యమైన నిర్మాణం జరిగింది. ప్రతి అణువులో ఆయన ప్రాణ చైతన్యాన్ని ఇక్కడ దర్శనం చేసుకోవచ్చు. బ్రహ్మాండమైన ప్రజ్ఞ నగరం, యుగనిర్మాణ విద్యాలయం, సాహిత్యాన్ని ముద్రించటానికి పెద్దపెద్ద ఆఫ్‌సెట్ యంత్రాలు పూజ్యవరులు జీవితమంతా వ్రాసిన సాహిత్య వితరణ, విస్తరణ చేసే యంత్రాగాన్నంతటిని ఇక్కడ చూడవచ్చు.

## శాంతికుంజ్-హరిద్వార్ :

ఇది ఋషి పరంపర బీజారోహణ కేంద్రం రూపంలో 1971లో స్థాపింపబడింది. అప్పుడు పరమ పూజ్య గురుదేవులు మధురను శాశ్వతంగా వదిలిపెట్టి పరమవందనీయ మాతాజీని, అఖండ దీపాన్ని ఇక్కడికి తీసుకువచ్చి వదిలిపెట్టి తాము హిమాలయాలకు వెళ్లిపోయారు. పరమ వందనీయ మాతాజీ 24 మంది వివాహముకాని కన్యలతో పాటు అఖండదీపం ఎదుట 240 కోట్ల గాయత్రీ అఖండ అనుష్టానాన్ని ప్రారంభించారు. పూజ్యవరులు ప్రాణ ప్రత్యావర్తన శిబిరాలు, జీవన సాధనా శిబిరాలు, వానప్రస్థ శిబిరాలు మొదలైన వాటిని మాధ్యమం చేసుకొని విభిన్న రంగాలలో చురుకుగా పనిచేసే కార్యకర్తలను ఇక్కడ సంఘటిత పరిచారు. ఇక్కడ వరుసగా శిబిరాలు కల్పసాధనలు, సంజీవనీ సాధనా శిబిరాల రూపంలో అప్పటి నుండి 9 రోజుల శిబిరాలు, నెలరోజుల యుగశిల్పి ప్రశిక్షణ శిబిరాలు నడుస్తునే ఉన్నాయి.

శాంతికుంజ్ గాయత్రీ తీర్థ రూపాన్ని ఇచ్చి సప్తర్షుల విగ్రహాలను 1978-79లో స్థాపించడం జరిగింది. ఒక దేవాత్మ హిమలయం నిర్మింపబడింది.

ఇక్కడ సంస్కారాలన్నింటిని నిర్వహించే పద్ధతి రూపొందించబడింది. అది నిరంతరం నడుస్తూనే ఉన్నది. ప్రతినిత్యం ఇక్కడ దీక్ష, పుంసవన, నామకరణం, అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం, శ్రాద్ధ తర్పణలు మొదలైన సంస్కారాలు జరుగుతుంటాయి.

శాంతికుంజ్‌యొక్క గాయత్రీ నగరం ఇప్పుడొక బ్రహ్మాండమైన సంస్థాపన రూపంలోనూ, ఒక ఎకాడమీ రూపంలోనూ విరాజిల్లుతూ దర్శనమిస్తుంది. ఇందులో ఒకేసారి పదివేలమంది విశ్రమించవచ్చు. దీని నిర్మాణం 1981-82లో ప్రారంభమైనది. విలక్షణమూ, దుర్లభమైన వనమూలికల చెట్లు నాటబడ్డాయి. ప్రఖర ప్రజ్ఞ, సజల శ్రద్ధల రూపంలో తీర్థ స్థలాన్ని పూజ్యవరులు తమ జీవనకాలంలో నిర్మింపచేశారు. ఆయన ఆదేశించినట్లు ఈ పుణ్యఋషి దంపతుల శరీరం త్యాగం అనంతరం వారి పార్థివ శరీరాలు అగ్నికి ఆహుతి చేయబడినాయి. స్వావలంబన విద్యాలయం మొదలుకుని ఒక విశాలమైన వంటశాల నిర్మాణం, గాయత్రీ విద్యాపీఠం మొదలుకుని అన్ని ప్రభుత్వ విభాగాల కర్మచారుల శిక్షణా వ్యవస్థ వరకూ ఇక్కడనే స్థాపించటం జరిగింది. ఇది ఒక ప్రాణమున్న, మేల్కొని ఉన్న తీర్థంగా రూపుదిద్దుకుంది. ఇక్కడ ఉజ్జ్వల భవిష్యత్తు యొక్క ప్రతిబింబము చూడగలము. ఈ స్థానం హరిద్వార్ రైల్వేస్టేషను నుండి 7 కిలోమీటర్ల దూరంలో ఋషీకేశ్ మార్గంలో సప్తర్షిక్షేత్రంలో ఉన్నది.

## బ్రహ్మవర్చశ్ శోధ్ సంస్థాన్, హరిద్వార్:

ఇక్కడ విజ్ఞాన, ఆధ్యాత్మల సమన్వయం యొక్క నూతన పరిశోధనా కార్యక్రమం నడుస్తున్నది. దీనిని 1979 గాయత్రీ జయంతి శుభదినాన ప్రారంభించారు. శాంతికుంజ్ నుంచి అర కిలోమీటరు దూరంలో గంగాతీరంవద్ద నిర్మింపబడిన ఈ సంస్థానం తన ఆకర్షణీయమైన నిర్మాణంమూలంగా సహజంగానే అందరి మనస్సులనూ దోచుకొని ఆహ్వానిస్తూ ఉంటుంది గ్రౌండ్‌ఫ్లోర్ మీద విజ్ఞానానికి సంబంధించిన ఎన్నో ఉపకరణాలతో అలంకరింపబడిన ఒక యజ్ఞశాల నిర్మింపబడినది. 24 గదులలో గాయత్రీ మహాశక్తి 24 విగ్రహాలు, బీజమంత్రాలు వాటి ఫలశ్రుతితో సహా ప్రతిష్టించటం జరిగింది. మొదటి అంతస్తులో ఒక వైజ్ఞానిక ప్రయోగశాల ఉన్నది అక్కడ ఉన్నఉపకరణలతో సాధనకు ముందు, తరువాత, యజ్ఞం మంత్రోచ్చారణలకు ముందు, తరువాత శరీరంలోనూ మనస్సులోనూ వచ్చేమార్పులను, రక్తం తదితర మూలకాల స్థితిని పరిశీలించి అంచనా వేయటం జరుగుతుంది. వీటినిబట్టి సాధకులకు సాధనకు సంబంధించిన సలహాలు ఇవ్వటం జరుగుతుంది. ఇక్కడ వనమూలికల విశ్లేషణ గూడా చేయబడుతుంది. యజ్ఞశక్తి, మంత్రశక్తుల ప్రభావం సాధకుని మస్తిష్కంలోని తరంగాల మీద జీవ విద్యుత్తు మొదలైన వాటిమీద పడేదీ ఇక్కడ కనుగొనబడుతుంది. విభిన్నరీతుల మనోవైజ్ఞానిక పరీక్షలు గూడ ఇక్కడ జరుగుతాయి. రెండవ అంతస్తులో ఒక విశాలమైన పుస్తక భాండాగారం స్థాపించబడింది. ఇక్కడ ప్రపంచం నాలుగు చెరగుల నుండి పరిశోధనా గ్రంథాలు వైజ్ఞానిక ఆధ్యాత్మికవాదము మీద సేకరించి అట్టిపెట్టారు. 45,000కు మించిన అటువంటి గ్రంథాలు ఇక్కడ ఉన్నాయి. అందులో కొన్ని ప్రాచీన పాండులిపిలో గూడా ఉన్నాయి.మరెక్కడా లభించనటువంటి అనుపమ సంకలనమిది అనిచెప్పవచ్చు.

## దేవ సంస్కృతి విశ్వవిద్యాలయం:

ప్రాచీన గురుకుల పరంపర మీద ఆధారపడిన ఋషుల ప్రాణశక్తి, సాంస్కృతిక చైతన్యంతో నిండిఉన్న మహామానవులను తయారు చేసేటందుకు సంకల్పించబడిన ఒక సంస్థాపన–దేవసంస్కృతి విశ్వ విద్యాలయం. 1964 మార్చి నెల అఖండజ్యోతి పత్రికలో పరమపూజ్య గురుదేవులు వ్రాశారు – **"నిజమైన మనుషులు, పెద్ద మనుషులు, గొప్ప మనుష్యులు సర్వాంగపూర్ణ మనుషులను తయారుచేసే అవసరాన్ని పూర్తి చేసేట్టువంటి విశ్వవిద్యాలయము ఒకటి మన దేశంలో ఉండాలి."** పూజ్య గురుదేవుల ఆకాంక్షను పూర్తి చేయటం కోసం దేవసంస్కృతి విశ్వవిద్యాలయ స్థాపన దేశంలోని యువతను ఆదరించి, మెరుగుదిద్ది, వారిని శ్రేష్ఠ పౌరులుగా సమర్పితులైన స్వయంసేవకులుగా, ప్రఖర దేశభక్తులుగా, విషయ విశేషజ్ఞులుగా మలచటముతోపాటు మహామానవులు, దేవమానవులుగా తయారుచేసే పావన ఉద్దేశ్యంతో చేయటం జరిగింది. **శ్రమ, సాహసం, సంకల్పం, వ్యక్తిత్వము కలవారైన స్త్రీ–పురుషులను తయారుచేసే నర్సరి రూపంలో దీనిని స్థాపించటం జరిగింది.** దీని వలన విద్యార్థిని, విద్యార్థులు తమ స్థానాన్ని స్వయంగా నిర్మించుకోవటంలో దక్షులు కాగలరు. వారు ఇతర డిగ్రీ పొందిన అసంఖ్యాకులైన యువతీ–యువకులు వలె ఉద్యోగం కోసం అక్కడా–ఇక్కడా ఎదురుదెబ్బలు తినవల్సిన అగత్యం లేకుండా. విశ్వవిద్యాలయములో దేవ సంస్కృతి మీద ఆధారితమైన జ్ఞాన పరంపరలు అయిన

ధర్మం, తత్వశాస్త్రం, సంస్కృతి మొదలైన వాటి మీద నిర్మితమైన పాఠ్యక్రమముల మీద శిక్షణ, పరిశోధన కార్యము ఇక్కడ జరుగుతుంది. ఇక్కడ విజ్ఞాన పరంపరలైన గణితం, జ్యోతిష్యం, ఆయుర్వేదం, మంత్ర విజ్ఞానము, యోగవిజ్ఞానము, మనోవిజ్ఞానము మొదలైన పాఠ్యక్రమముల అధ్యయనము, పరిశోధన జరుగుతుంటాయి. హరిద్వార్ నుంచి ఏడు కి.మీ. దూరంలో ఋషికేశమార్గములో శాంతికుంజ్ నుంచి కేవలము అరకిలో మీటరు దూరంలో ప్రకృతి రమణీయతతో కూడిన భూక్షేత్రములో ఈ విద్యాలయం ఇంచుమించు లక్ష చదరపు మీటర్లలో విస్తరించి ఉంది. ఈ క్షేత్రం ఒకప్పుడు సప్తఋషుల తపఃస్థలం, జ్ఞానము యొక్క విస్తీర్ణం ఇక్కడ స్వయముగా విచ్చుకుంటూపోతుంది. శిక్షణ, ఆరోగ్యం, సాధన, స్వావలంబన ఈ నాలుగు విభాగములలో భాగంగా, మనో విజ్ఞానము, యోగ, సంగీతము, జర్నలిజము, గ్రామీణవికాసము, ఆరోగ్యసంరక్షణ మొదలైన అనేక విషయాలలో పాఠ్యక్రమములు నడవబడుచున్నవి. దేవ సంస్కృతి విశ్వవిద్యాలయములో ప్రవేశానికి సంబంధించి ఎంపికల ప్రక్రియ మొదలైన వాటి వివరములు, ప్రాస్పెక్టస్ విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.dsvv.orgని చూడగలరు. టెలిఫోన్ 91-1334-261485, 261367, extn: 405, 490. ఈ సంస్థానములే కాక దేశ విదేశాలలో ఇంచుమించు నాలుగువేల గాయత్రీ శక్తిపీఠాలు, ప్రజ్ఞాపీఠాలు ప్రజ్ఞా మండలుల, మహిళామండలుల మాధ్యమంగా ప్రచార కార్యక్రమము నిర్వహించబడుతూ ఉంటుంది.

యుగసాహిత్య ప్రచారమనే పుణ్యకార్యములో అభిరుచి కలిగిన
మహానుభావులు జ్ఞానయజ్ఞానికి సంబంధించిన అనేక ప్రణాళికలకు
సంబంధించి ఉత్తర వ్యవహారములు నడుపవల్సిన చిరునామా

**SRI VEDAMATA GAYATRI TRUST, BUSINESS DIVISION**
SBH, S.R. Nagar Branch, Hyderabad,
**A/c. No. 52087941544 - IFSC Code SBHY 0020308**

**గాయత్రీ చేతనా కేంద్రం**
అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట,
హైదరాబాద్ - 500 018. **ఫోన్: (040) 23700722**
E-mail : gckhyderabad@yahoo.com / gckhyderabad@gmail.com



## తెలుగు పుస్తకముల వెలల పట్టిక

| బుక్ కోడ్ | పుస్తకం పేరు | వెల రూ. |
|---|---|---|
| TL01 | తెలుగు పుస్తకముల సూచిక<br>Yug Nirman Yojana Ek Parichay (Catalogue-2010) | 10-00 |
| TL02 | యుగశక్తి గాయత్రి మాస పత్రిక<br>Yug Shakti Gayatri Masa Patrika | 10-00 |
| TL03 | కర్మకాండ భాస్కర్<br>Karmakand Bhaskar | 80-00 |
| TL04 | ఉపాసన ఎందుకు ఫలించదు? (పాకెట్)<br>Upasana Kyon Phalit Nahi Hoti Hai (Pocket) | 02-00 |
| TL05 | వేదమాత దేవమాత భగవతి గ్రాయత్రి (పాకెట్)<br>Vedmata , Devmata, Bhagavati Gayatri (Pocket) | 02-00 |
| TL06 | ధర్మశాస్త్రాల సారము గాయత్రి (పాకెట్)<br>DharmaShastron Ka Saar Gayatri (Pocket) | 02-00 |
| TL07 | గాయత్రి ఉపాసన ద్వారా మానవజీవనము<br>యొక్క సార్థకత (పాకెట్)<br>Gayatri Upasana Se Manav Jeevan Ki Sardhakta (Pocket) | 02-00 |
| TL08 | సామాజిక కర్తవ్యము (పాకెట్)<br>Samajik Kartavya (Pocket) | 02-00 |
| TL09 | స్త్రీలు గాయత్రి సాధన చేయవచ్చా? (పాకెట్)<br>Striyon Ko Gayatri Sadhan Adhikaar Hai (Pocket) | 02-00 |
| TL10 | విశేష బాధలకు కొన్ని విశేష గాయత్రీ సాధనలు (పాకెట్)<br>Vishesh Samasyaon Ka Vishesh Gayatri Sadhana (Pocket) | 02-00 |
| TL11 | గాయత్రీ మహావిజ్ఞాన్ సెట్ (3 భాగాలు)<br>Gayatri Maha Vigyan (Set) | 145-00 |
| TL12 | గాయత్రీ మహావిజ్ఞాన్ సంపుటి<br>Gayatri Maha Vigyan (Sanyukta) | 100-00 |
| TL13 | బుక్ సెట్ (5 పుస్తకాలు) Book Set (5 books)<br>1) రానున్న మహావిపత్తునకు రక్షక కవచం 2) గాయత్రీ ఉపాసన<br>3) ధైర్యం విడువకండి 4) నిత్యజీవితంలో తులసి<br>5) ఉపాసన, సాధన, ఆరాధనల త్రివేణి | 10-00 |

| బుక్ కోడ్ | పుస్తకం పేరు | వెల రూ. |
|---|---|---|
| TL14 | బుక్ సెట్ (9 పుస్తకాలు) Book Set (9 books)<br>1) సత్యన్నారాయణ వ్రత కథ 2) ప్రతిభావంతులారా లేవండి<br>3) గృహస్థ జీవనం ఒక తపోవనం 4) మానసిక సంతులనం<br>5) ఏమి తినాలి? ఎలా తినాలి? 6) ఆత్మహత్యలు ఎందుకు?<br>7) దేవాలయాలు జనజాగరణ కేంద్రాలు<br>8) బుద్ధి, నిజాయితి, బాధ్యత, పరాక్రమం 9) తల్లి దీవెనలు | 20-00 |
| TL15 | గాయత్రి యోగము<br>Gayatri Yog | 16-00 |
| TL16 | బుద్ధి వికాసానికి వైజ్ఞానిక విధానము<br>Buddhi Badane Ki Vaigyanik Vidhi | 06-00 |
| TL17 | ఆద్యశక్తి గాయత్రి సమర్థ సాధన<br>Adya Shakti Gayatri Ki Samarth Sadhana | 04-00 |
| TL18 | నూతన సృజనకు మహాకాలుని ప్రణాళిక<br>Nav Srujan Ke Nimitta Mahakal Ki Taiyary | 04-00 |
| TL19 | ఈశ్వరుని విరాట్ రూపము<br>Eshwar Ka Virat Roop | 04-00 |
| TL20 | బ్రహ్మజ్ఞాన ప్రకాశం<br>Brahm Gyan Ka Prakash | 04-00 |
| TL21 | శక్తుల సదుపయోగం<br>Shakti Ka Sadupyog | 04-00 |
| TL22 | ధనము - సదుపయోగము<br>Dhan Ka Sadupayog | 04-00 |
| TL23 | ఆపదలలో ధైర్యం<br>Apattiyon Me Dhairya | 04-00 |
| TL24 | నారీ మహాత్మ్యం<br>Nari ki Mahanta (Collection from Pragya Puran) | 05-00 |
| TL25 | గృహలక్ష్మి ప్రతిష్ఠ<br>Grah Lakshami Pratishtha | 05-00 |
| TL26 | అమృత కలశం<br>Amrit Kalash (Gurudev's Lectures) | 35-00 |



| బుక్ కోడ్ | పుస్తకం పేరు | వెల రూ. |
|---|---|---|
| TL27 | ఆత్మ కథ<br>Hamara Vasiyat Aur Virasat | 35-00 |
| TL28 | ఆత్మ కథ (బౌన్డ్)<br>Hamara Vasiyat Aur Virasat (Bound) | 50-00 |
| TL29 | గాయత్రి 24 శక్తి ధారలు (ఆల్బమ్)<br>Gayatri Ki 24 Shakti Dharayen (album) | 30-00 |
| TL30 | వేదముల దివ్య సందేశం (బౌన్డ్) మొదటిభాగం<br>Vedon Ka Divya Sandesh- (1st Part, bound) | 40-00 |
| TL31 | దివ్య చరితం (మాతాజీ)<br>Divya Charitra (Mata Bhagavati Devi Sharma)<br>from Akhand Jyoti | 40-00 |
| TL32 | పాకెట్ బుక్ సెట్ (పాకెట్)<br>Pocket Book Set | 15-00 |
| TL33 | సత్యయుగ పునరాగమనం<br>Satayug Ki Vapsi | 04-00 |
| TL34 | జీవనదేవతా సాధన-ఆరాధన<br>Jeevan Devata Ki Sadhana Aradhana | 06-00 |
| TL35 | ఋషి చింతన సాన్నిధ్యంలో (బౌన్డ్)<br>Rishi Chintan ke Sanidhya me (Bound) | 250-00 |
| TL36 | లోక సేవకులకు మార్గదర్శనం<br>Lokseviyom ke Disha Bodh | 15-00 |
| TL37 | ఉపాసనకు రెండు చరణాలు జపం-ధ్యానము<br>Upasana Ke Do Charan- Jap Aur Dhyan | 07-00 |
| TL38 | అందరికోసం సులభమైన ఉపాసన-సాధన<br>Sab ke liye Sulabh Upasana Sadhana | 10-00 |
| TL39 | సాధనలో ప్రాణంవస్తే పరిపూర్ణత కలుగుతుంది<br>Sadhana Me Pran Aajay to Kamaal Ho Jaye | 10-00 |
| TL40 | సృష్టికర్త పరమప్రసాదం ప్రఖర-ప్రజ్ఞ<br>Srashta Ka Param Prasad-Prakhar Pragya | 06-00 |
| TL41 | ఇరవై ఒకటో శతాబ్ది ఉజ్వల భవిష్యత్తు - 1వ భాగము<br>Ekkisavisadi Banam Ujjval Bhavishya (Part1) | 06-00 |

| బుక్ కోడ్ | పుస్తకం పేరు | వెల రూ. |
|---|---|---|
| TL42 | చదువు – విద్య<br>Shiksha Hi Nahin Vidya Bhi | 04-00 |
| TL43 | నేటి సమస్యలు రేపటి సమాధానాలు<br>Samsyayen Aaj Ki Samadhan Kal Ke | 05-00 |
| TL44 | జీవన సాధనకు బంగారు సూత్రాలు<br>Jeevan Sadhana Ke Swarnim Sutra | 05-00 |
| TL45 | భావ సంవేదనల గంగోత్రి<br>Bhav Samvedanaon Ki Gangotri | 05-00 |
| TL46 | మహాకాలుని యుగ పరివర్తన ప్రక్రియ<br>Mahakar Aur Uski Yug Pratyavartan Prakriya | 30-00 |
| TL47 | భగవంతుడు ఎవరు ? ఎలా ? ఎక్కడ ?<br>Eshwar kaun Hai? Kaisa Hai? Kaha Hai? | 20-00 |
| TL48 | సంక్షిప్త గాయత్రి హవన విధి<br>Gayatri Hawan Vidhi | 10-00 |
| TL49 | ఇరవై యొకటో శతాబ్ది ఉజ్వల భవిష్యత్తు – 2వ భాగము<br>Ekkisavisadi Banam Ujjval Bhavishya (Part2) | 06-00 |
| TL50 | యుగ ఆవశ్యకత ప్రతిభా సంస్కరణ – 1వ భాగము<br>Yug Ki Mang Pratibha Parishkar (Part-1) | 06-00 |
| TL51 | యుగ ఆవశ్యకత ప్రతిభా సంస్కరణ – 2వ భాగము<br>Yug Ki Mang Pratibha Parishkar (Part-2) | 06-00 |
| TL52 | మార్పు యొక్క మహత్తర క్షణాలు<br>Parivartan Ke Mahan Kshan | 05-00 |
| TL53 | ప్రజ్ఞావతార విస్తరణ ప్రక్రియ<br>Pragyavatar Ki Vistar Prakriya | 04-00 |
| TL54 | మనః స్థితి మారితే పరిస్థితులు మారుతాయి<br>Manah Sthiti Badale To Paristhiti Badale | 05-00 |
| TL55 | సంజీవనీ విద్య యొక్క విస్తరణ<br>Sanjivani Vidya Ka Vistar | 04-00 |
| TL56 | మహిళా జాగరణ ఉద్యమము<br>Mahila Jagriti Abhiyan | 04-00 |



| బుక్ కోడ్ | పుస్తకం పేరు | వెల రూ. |
|---|---|---|
| TL57 | సమయదానమే యుగ ధర్మము<br>Samaydan Hi Yug Dharm | 05-00 |
| TL58 | ప్రతిభావంతులకు మహాకాలుని పిలుపు<br>Mahakal Ka Pratibhaon Ka Amantran | 05-00 |
| TL59 | ప్రజ్ఞా పురాణం సెట్<br>Pragya Puran Set | 78-00 |
| TL60 | క్రాంతి ధర్మి సాహిత్యం సెట్<br>Kranti Dharmi Set | 75-00 |
| TL61 | ఆసన ప్రాణాయామాలు<br>Asan Pranayam | 05-00 |
| TL62 | ఆధ్యాత్మిక కామ విజ్ఞానము<br>Adhyatmik Kam Vigyan | 15-00 |
| TL63 | ఆరోగ్య జీవన రహస్యం (పాకెట్)<br>Swasthya Jeevan ke Rahasya | 02-00 |
| TL64 | ఆరోగ్య సమస్యలు సమాధానములు<br>Arogya Samasya Samadhan | 10-00 |
| TL65 | ఆత్మహత్యలు ఎందుకు? (పాకెట్)<br>Atm Hatya Kyon ? (Pocket) | 03-00 |
| TL66 | యుగ యజ్ఞ పద్ధతి (దీప యజ్ఞం)<br>Yug Yagya Padhati | 05-00 |
| TL67 | ఏకాంత సహచరులు<br>Sunsan Ke Sahachar | 20-00 |
| TL68 | ఈశ్వరుని అస్థిత్వం<br>Eshwar Ka Asthitva | 02-00 |
| TL69 | గహనా కర్మణో గతిః<br>Gahana Karmano Gatihi | 06-00 |
| TL70 | గాయత్రి చాలీసా చిత్రావళి<br>Gayatri Chalisa Chitravali | 20-00 |
| TL71 | యుగ సంగీతం – 3వ భాగము<br>Yug Sangeetam Part-3 | 10-00 |

| బుక్ కోడ్ | పుస్తకం పేరు | వెల రూ. |
|---|---|---|
